neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 30 గురువారం, ఏప్రిల్ 2026 సంపుటి : 15 సంచిక :356 పేజీలు 12 వెల : 5/-

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్జబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.




## అధికారం రావడం..పోవడం

# రొటీన్ వ్యవహారం...

**హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు**

**రేవంత్‌తో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,ఏప్రిల్ 29(నీలగిరి వార్త

అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆర్ఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్టు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన మాటలను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు..

## సిఎం రేవంత్‌తో కొత్త డిజిపి ఆనంద్

# భేటీ...



- తనపై నమ్మకంతో డిజిపిగా నియమించినందుకు కృతజ్ఞతలు
- నేడు పదవీవిరమణ చేయనున్న ప్రస్తుత డిజిపి
- 1న బాధ్యతలు తీసుకోనున్న ఆనంద్

హైదరాబాద్,ఏప్రిల్ 29(నీలగిరి వార్త

తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భేటీ అయ్యారు. రాష్ట్ర శాంతిభద్రతల పరిరక్షణలో తనపై నమ్మకం ఉంచి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు ఈ సందర్భంగా సీవీ ఆనంద్ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం,పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే అంశాలపై సీఎం ఈ సందర్భంగా పలు సూచనలు చేసినట్లు సమాచారం. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉన్న సీవీ ఆనంద్, ఇప్పుడు రాష్ట్ర పోలీస్ బాస్ గా పగ్గాలు చేపట్టడంతో పోలీస్ శాఖలో సరికొత్త ఉత్సాహం కనిపిస్తోంది.సీఎం రేవంత్ రెడ్డి సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలుపారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా విధులు నిర్వహించాలని సూచించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ (1991 బ్యాచ్)ను డీజీపీగా నియమిస్తూ సీఎస్ కే.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఏప్రిల్30న పదవీవిరమణ పొందనున్నారు.



బెంగాల్లో ముగిసిన

## రెండోదశ పోలింగ్


- 90శాతం దాటిన పోలింగ్
- మరింత పెరిగే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడి

కోల్‌కతా,ఏప్రిల్ 29నీలగిరి వార్త

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ముగిసింది.

## ఐదు రాష్ట్రాల్లో విజయంతో

# హ్యాట్రిక్...



- బెంగాల్లో ఓటింగ్ పెరగడం ప్రజల ఉత్సాహానికి సంకేతం
- బెంగాల్లో బిజెపి అధికారంలోకి రాబోతోంది
- మే4న ఫలితాలతో ఇది రూఢీ కానుంది
- గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ

లక్నో,ఏప్రిల్ 29(నీలగిరి వార్త

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



## ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

- ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్ 29నీలగిరి వార్త

: ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.



## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా

# కాంగ్రెస్‌దే విజయం

- దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్,ఏప్రిల్ 29నీలగిరి వార్త

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

# క్రీడలతోనే యువతలో చైతన్యం

**- బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష**

పెద్దపల్లి ప్రతినిధి, న్రీలగిరి వార్త

నియోజకవర్గ వ్యాప్తంగా గత 15 రోజులుగా బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా సాగిన జ్యోతిబా పూలే– అంబేద్కర్ జై యుగం కప్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో విజయవంతం గా ముగిసింది. ఓదెల మండల పరిధిలోని కనగర్తి పాఠశాల మైదానంలో ఆర్గనైజర్లు కళ్యాణం మహేష్, మద్దికుంట సురేష్ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఫైనల్ పోరులో కొలనూర్ సందీప్ టీం వర్సెస్ కొమ్మిరె అనిల్ టీం జట్లు తలపడగా,కొలనూర్ జట్టు విజేతగా నిలిచి షీల్డ్ మరియు రూ.10వేల నగదు బహుమతిని గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కొ[illegible]రె జట్టు షీల్డ్ తో పాం[illegible] రూ.5 వేల నగదు బహుమతిని సొంతం చేసుకుంది.అలాగే సుల్తానాబాద్ టౌన్ పరిధిలో జరిగిన పోటీలలో 8వ వార్డు జట్టు విన్నర్‌గా,6వ వార్డు జట్టు రన్నర్‌గా నిలిచాయి. ఫై నల్ మ్యాచ్‌కు బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియో జకవర్గంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు.జ్యోతిబా పూలే మరియు అంబేద్కర్ ఆశయాలకు గుర్తింపుగా జై యుగం కప్ పేరుతో ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతా యని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి–కుమార్, ఉప సర్పంచ్ ముచ్చ సాయి రాణికొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య,బీఆర్ఎస్ గ్రామ వైస్ ప్రెసిడెంట్ పిట్టల సదయ్య,మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య,మాజీ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్,వార్డు మెంబర్లు కుమార్,అమర్ తో పాటు అసెంబ్లీ ఆర్గనైజర్ మాలిక్,సాతూరి అనిల్, బండా నిఖిల్,దొడ్డి అశోక్,పరికిపండ్ల రామ్, పెండెం కుమార్, గ్రామ యువకులు పాల్గొన్నారు



# ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీడీవో

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక దేవరకొండ ఎంపిడిఓ ఎస్డి డానియల్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు , అధ్యాపకులు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల్లో కూడా స్ఫూర్తి నింపే కార్యక్రమాలకు మా కళాశాల శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం కళాశాల 2026-27 విద్యా సంవత్సర గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య సి.ఓ.ఈ జి .లింగారెడ్డి , ఏ . శ్రీను, జగపతిబాబు ,తదితర కళాశాల సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# కృష్ణవేణి విద్యార్థుల విజయభేరి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 2025 26 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో స్థానిక దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. సాధించిన పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను షాపియా కౌసర్(585), ఈ రసజ్ఞ(584), ఎస్డి వజహతుల్లా ( 583) ఎస్ కీర్తన(580) మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో పాటుగా 500 మార్కులకు పైగా 65 మంది విద్యార్థులు జయకేతనం ఎగురవేసి 100% ఉత్తీర్ణత సాధించారని డైరెక్టర్ సి .రాజకుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్ సి. రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ జి .నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఎండి. అన్వర్ హుస్సేన్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.






# పదవ తరగతి ఫలితాలలో స్టేట్ 2 ర్యాంకుతో 'జయ' ప్రభంజనం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

పదవ తరగతి ఫలితాలలో జయ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారు. డి. రిత్విక స్టేట్ సెకండ్ ర్యాంక్ 596 సాధించడంతో పాటు 11 మంది విద్యార్థులు 590 పైన మార్కులు సాధించారు. 11 మంది 590 పైన, , 61 మంది 580 ఆ పైన, 143 మంది 570 ఆ పైన, 238 మంది 560 ఆపైన, 330 మంది 550 ఆపైన, 586 మంది 500 ఆపైన మార్కులతో పాటు హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు 500 ఆ పైన మార్కులు సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

**పాఠశాలనుండి 590 ఆపైన సాధించిన విద్యార్థులు**

దాసరి రిత్విక -596, బోడ ప్రసన్న-595, కట్ట దేవి ప్రియా-594, పోతుగంటి శ్రీశ్వాస-594, బుడిగ సాన్విక- 593, తిప్పణ శ్రీజ రెడ్డి- 593, కైరోజు హేమంత్ సాయి-592, ఖరెడ్డి హర్షిత-591, కక్కిరేని ప్రజ్వల- 591, నిమ్మల వైశాలి- 591, తోవిటి సహస్ర-591తో పాటు స్కూల్ లో అందరు విద్యార్థులు సగటు మార్కులు 540 సాధించారు. ప్రతిభను కనబరచిన విద్యారినీ విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని మరియు సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.




# 10వ తరగతి ఫలితాలలో సాయి సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

తెలంగాణ ప్రభుత్వం వెలువడించిన పదవ తరగతి ఫలితాలలో సాయి సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గొల్లూరి సహస్ర 582 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. అత్యధిక మార్కులు 582 సాధించిన సహస్ర ని, అలాగే డి. సిరి చందన 574, ఎన్. సాత్విక్ 572, ఎన్ .చరణ్ 571 విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పాఠశాలలో 10వ తరగతి పరీక్షలకు 92 మంది విద్యార్థులు హాజరుకాగా 54 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఇంతటి విజయానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులందరికీ ధన్యవాదములు తెలియజేశారు. విధంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టెడిట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముందు ముందు ఇదే స్ఫూర్తితో మంచి ఫలితాలు సాధిస్తామని అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు రాజు, కిరణ్, రమేష్, రోని, ప్రసాద్, సఫియా, రేఖ, శశిరేఖ, మమత తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బచ్‌పన్ ఒ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ అద్భుత విజయం పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలోని బచ్‌పన్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ పదవ తరగతి ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచింది. పాఠశాల ప్రారంభించిన కేవలం రెండవ సంవత్సరంలోనే, కేవలం 17 మంది విద్యార్థులతో అద్భుతమైన మార్కులు సాధించడమే కాకుండా, 100% ఉత్తీర్ణత నమోదు చేసి రికార్డు సృష్టించింది. పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలుసముద్రాల సహస్ర 568/600గోలి శరత్ రెడ్డి 562/600ధరావత్ సంజన 552/600, ?జుబేయ్ తహరీమ్ 549/600,
?నైనిక బ్లోసమ్ -- 549/600,మొత్తం 17 మంది విద్యార్థుల్లో 12 మంది 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం.విద్యార్థులు ప్రతి సబ్జెక్టులోనూ తమ ప్రతిభను చాటుకున్నారు.?తెలుగు 99?హిందీ 99?ఇంగ్లీష్ 99?మాథ్స్ 98?సైన్స్ 97
?సోషల్100 ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు కష్టపడి బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ఉత్తమ సేవలకు గాను పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవార్డు

## కలెక్టర్ చే అవార్డు అందుకున్న గుమ్మడవెల్లి శ్రీనివాస్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ ఉద్యోగ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి సేవలు అందించినప్పుడే ఇలాంటి అవార్డులకు అర్హత సాధిస్తారని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు . ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా నల్గొండలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ఉత్తమ సేవలకు గాను దేవరకొండ మండలం తెలుగుపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రం లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ (పశు సంపద అధికారి) పని చేస్తున్న గుమ్మడవెల్లి శ్రీనివాస్ కు సేవా పతకం లభించింది.బుధవారం జిల్లా కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అవార్డు ను అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ జీవీ రమేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన నారాయణ స్కూల్ విద్యార్థులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నారాయణ స్కూల్ విద్యార్థి సాయి శ్రోణిత్ రెడ్డి 592 మార్కులతో రాష్ట్రంలో 6 వ ర్యాంక్ సాధించారని నారాయణ స్కూల్ ఏజీఎం రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ స్కూల్ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన 86 మంది విద్యార్థులలో 80 మంది 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 7 గురు విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారని, 45 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించారని, సగటున 543 మార్కులు సాదించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, డీన్ నాగరాజు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ – ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఘన విజయం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త ఏప్రిల్ 29**

మునగాల: మునగాల మండల కేంద్రంలో విడుదలైన మార్చి--2026 ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మండల స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం తీసుకున్న శ్రద్ధ కలిసివచ్చి ఈ విజయానికి కారణమయ్యాయి.ఈ ఫలితాల్లో శ్రావణి 555 మార్కులు సాధించి పాఠశాలలోనే కాకుండా మండలంలోనూ అగ్రస్థానంలో నిలిచింది. వి. వెంకట నాగ చైతన్య 548 మార్కులతో ద్వితీయ స్థానం, ఎమ్.డి. ఫరహాన్ 547 మార్కులతో తృతీయ స్థానం సాధించి ప్రతిభను చాటుకున్నారు. అలాగే జి. మేఘన 532, చి. స్నిగ్ధ మీనా 531 మార్కులు సాధించి ఉన్నత స్థానాల్లో నిలిచారు.ఇక ఎ. రోహిత్ 529, పి. రాజేశ్వరి 528, బి. రూప 524, ఎ. అభినయ్ 522 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించారు. జి. ప్రేమ్ కుమార్ 512, బి. శరణ్య 511, కె. నిషి 511, చి. రాఘవ 508, జె. త్రివేణి 502 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు.పాఠశాల విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ప్రజ్ఞ హై స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తుండగా, ఈ సంవత్సరం సాధించిన ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ప్రతిబింబిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల క్రమశిక్షణ, కష్టపడి చదివే తత్వం,



ఉపాధ్యాయుల సమర్థమైన బోధన ఈవిజయానికి ప్రధాన కారణాలని వారుపేర్కొన్నారు.మొత్తంగా ఈ ఫలితాలు ప్రజ్ఞ హై స్కూల్‌కు గౌరవాన్ని తెచ్చిపెట్టడమే కాకుండా, మునగాల మండల విద్యా రంగంలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచాయి.




# రోడ్డు ప్రమాదం చేసిన వ్యక్తి,కి 1 సంవత్సరం జైలుశిక్ష మరియు జరిమానా1500/

**ఎస్సై బి ప్రవీణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ బి శ్రీను,లను అభినందించిన కోదాడ డిఎస్పి ఆర్ శ్రీనివాస్ రెడ్డి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 29

మునగాలతేదీ: 29.04.2026 బుధవారం కోదాడ సెకండ్ అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి జకియా సుల్తానా గారు రోడ్డు ప్రమాదం కేసులో నేరస్తునికి 01 సంవత్సరం జైలు శిక్ష మరియు రూ 1500/- జరిమాన విదించారు, కేసు పూర్వాపరాలు మునగాల: తేదీ: 23.10.2017 రోజు రాత్రి సుమారు 7:15 నిమిషాల సమయంలో ఆకుపాముల గ్రామస్తుడైన తాళ్లపాక సత్యం తండ్రి వీరయ్య అను అతడు తన స్నేహితుడు అయిన వీరబాబు లు కలిసి తమ సొంత పనిమీద ఆకుపాముల గ్రామం నుండి కోదాడ వైపునకు సర్వీసు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా సుమారు 7:30 గంటల సమయంలో కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన కందుల శ్రీను, తండ్రి రామయ్య అను అతను తన యొక్క కోడిగుడ్ల లోడ్ కలిగిన గూడ్స్ ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా బండికి లైట్లు లేకుండా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టగా తాళ్లపాక సత్యం అక్కడికక్కడే చనిపోయినాడు మరియు తనతో పాటుగా ఉన్న వీరబాబు అనే అతనికి బలమైన గాయాలు అయినవి ఇట్టి ఘటనపై తాళ్లపాక సత్యం అన్న అయినా తాళ్లపాక శ్రీను మునగాల పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై గడ్డం నగేష్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టునందు సదరు ఆటో డ్రైవర్ కందుల శ్రీను, పై కోదాడ కోర్ట్ నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సాక్షులను విచారించి కోదాడ సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ శ్రీమతి జకియా సుల్తానా, నేరస్థుడైన కందుల శ్రీను,కు ఒక సంవత్సరం జైలు



శిక్ష మరియు 1500/- రూపాయల జరిమానా విధించినారు.ఇట్టి కేసులో నేరస్తునికి శిక్షపడే విధంగా ఏపీపీ శ్రీమతి కారింగుల కళ్యాణి వాదనలు వినిపించగా మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, మరియు కోర్టు కానిస్టేబుల్ డి.శ్రీను లు సకాలంలో సాక్షులను కోర్టులో హాజరు పరిచి కేసుకు సహకరించినారు. కేసులో శిక్ష పడేలా చేసినందుకు వా× మరియు కోర్ట్ కానిస్టేబుల్ లను కోదాడ డి.ఎస్.పి ఆర్. శ్రీనివాస్ రెడ్డి,, అబినదించారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసే స్థాయి నీదికాదు "ఖబర్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి: కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు

**కొప్పుల జైపాల్ రెడ్డి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 29

మునగాల: తెలంగాణరాష్ట్ర గౌరవనీటిపారుదలశాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి పై మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి గారు నిప్పులు చెరిగారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓరవలేక రాష్ట్ర మంత్రివర్యులు పై అనుచిత వాక్యాలు చేయటం సిగ్గుచేటని ఆయన అన్నారు,ఈకార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిలేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీనాయకులు పిట్టల శ్రీనివాస్, బిట్టు వెంకటేశ్వర్లు, బిట్టు లింగయ్య, కోట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



# మునగాల పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ పార్టీనాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి పై పిటిషన్

**ఒంటెద్దు నరసింహారెడ్డి పై చట్టపరంగాచర్యలు తీసుకోవాలని పిటీషన్ ఇచ్చిన మండల కాంగ్రెస్ పార్టీప్రధానకార్యదర్శి పనస విజయ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 29

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై హైదరాబాదులో జరిగిన తెలంగాణ భవన్లో టిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో తప్పుడు ఆరోపణలు చేస్తూ దూషించినటువంటి నరసింహారెడ్డి పై బుధవారం కాంగ్రెస్ పార్టీ మండలప్రధాన కార్యదర్శి పనస విజయ్ కుమార్ స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్ కు పిటిషన్ ఇవ్వడం జరిగింది, తక్షణమే అతనిపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పనస విజయ్ కుమార్ కోరారు.




# ఘనంగాశ్రీ నాభిశిల (బొడ్రాయి), ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 29:

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ నాభిశిల (బొడ్రాయి), శ్రీ సీతారామ లక్ష్మణ నవగ్రహ శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. గత మూడు రోజులుగా శాస్త్రోక్తంగా సాగుతున్న ఈ వేడుకలు నేటి ప్రతిష్టాపనతో అత్యున్నత ఘట్టానికి చేరుకున్నాయి.శాస్త్రోక్తంగా ప్రతిష్టాపన కార్యక్రమాలుమంగళవాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్చారణలతో ఈ కార్యక్రమం ప్రారంబిచారు ముహూర్త సమయంలో నాభిశిల (బొడ్రాయి) మరియు ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. అనంతరం ధ్వజస్తంభానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి శిఖర దర్శనం చేయించారు.ఉదయం నుంచే యజ్ఞశాలలో హోమాలు, పూర్ణాహుతి వంటి ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి.గ్రామ దేవతగా భావించే బొడ్రాయికి మహిళలు మంగళహారతులు పట్టి, కుంభ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఉత్సవాలకు తరలివచ్చిన భక్తుల కోసం గ్రామస్తులు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఊరంతా తోరణాలు, విద్యుత్ దీపాల అలంకరణలతో కళకళలాడింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని, నాభిశిలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ రక్షణకు, సుభిక్షానికి సంకేతమైన నాభిశిల ప్రతిష్టాపన అందరి ఐకమత్యంతో విజయవంతంగా జరగడం పట్ల పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో గ్రామం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.లింగారెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.



# నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో వాహనాల తనిఖీ.

**బాలల భద్రత రక్ష నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న స్థానిక ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దు ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 29

మునగాల:ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా రవాణా వాహనాలను బస్సులు ఆటోలు ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలను తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారా అని నిగా ఉంచారు. అనంతరం స్థానిక ప్రజలకు ఎస్సై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై బిప్రవీణ్ కుమార్ తెలిపారు. డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.



# ఎస్వీఆర్ సెమీ రెసిడెన్షియల్ దేవరకొండ విద్యార్థి ప్రభంజనం

**డివిజన్ స్థాయిలో 591 మార్కులు మొదటి,**

**జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన విద్యార్థి సయ్యద్ అబ్దుల్**

**అభినందించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేష్, వాస శ్రావణ్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎస్వీఆర్ సెమీ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి సయ్యద్ అబ్దుల్ 2025- 26 సంవత్సరానికి గాను బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 591/600 అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరియు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. ఇటీవల వెలువడిన ఫలితాలలో అబ్దుల్ డివిజన్ స్థాయిలో ( మొదటి ) ర్యాంకు, అలాగే జిల్లా స్థాయిలో (ద్వితీయస్థానం ) ర్యాంకు సాధించి సత్తా చాటారు.?ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు పొట్టుముత్తు మహేష్ , వాస శ్రావణ్ లు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిసయ్యద్ అబ్దుల్ క్రమశిక్షణతో కూడిన చదువు, పట్టుదలే నేడు ఈ విజయానికి బాటలు వేసిందని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ ముందుంటుంది. డివిజన్ మరియు జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడం మా పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనం అని పేర్కొన్నారు.



?అత్యుత్తమ డివిజన్ జిల్లా ర్యాంకు సాధించిన సయ్యద్ అబ్దుల్‌ను పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు మరియు తోటి విద్యార్థులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. భవిష్యత్తులో విద్యార్థి అబ్దుల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులుపందిరి సచిన్ 587, కుంచకూరి సావి 587, మారం విశ్రుత 587, అమ్మిరెడ్డి నాగశ్రీ 582, షేక్ జుహేద్ 570 అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు.

# నరసింహులగూడెం గ్రామంలో ఘనంగా కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి 29వ వర్ధంతి వేడుకలు

**పేదలకు భూములు పంచి ప్రజా ఉద్యమంలో నిరంతరం ప్రజల కొరకు పనిచేసిన నాయకుడు కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి**

**సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 29

మునగాల:కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి 29 వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల సిపిఎం పార్టీకార్యదర్శి బుర్రి శ్రీరాములు, హాజరు అయ్యి ఆదిరెడ్డి, తెలంగాణ రైతంగా సాయుధ పోరాట అమరుల వారసుడిగా మునగాల పరగణాలో దళితులకు,పేదలకు భూములుపంచి ప్రజా ఉద్యమంలో, రైతాంగం వ్యవసాయకార్మికులు ప్రజలకోసం పనిచేసిన మహనీయుడు ఎర్రజెండా నాయకత్వాన ప్రజల కోసం పనిచేస్తున్న ఆదిరెడ్డి,ని కిరాతకంగా దారికాసి హత్య చేసినారు అరాచక శక్తులను కిరాయి అంతకులను ఎదిరించి మునగాల పరిగణ ప్రజలు ముఖ్యంగా నర్సింహులగూడెం గ్రామప్రజలు ఆదిరెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకు పోతున్నారు మానవాళి మనుగడ ఉన్నంత వరకు ఆదిరెడ్డి, ప్రజల హృదయాలలో చిరకాలం నిలిచిఉంటారని మాట్లాడినారు. ఈకార్యక్రమంలో. జిల్లాకమిటీ సభ్యులు జూలకంటివిజయలక్ష్మి, మండలకమిటీసభ్యులు జూలకంటి కొండారెడ్డి సోమపంగునర్సయ్య, గ్రామసర్పంచ్ .కుంచం ఇందిరా నర్సయ్య,ఉపసర్పంచ్ సీతారాములు. సిపిఎం పార్టీ గ్రామ శాఖకార్యదర్శులు.వెంకటరెడ్డి, శేఖర్, స్వరూప, రమేష్, కాస్మల్లి, పర్వీన్, రాములమ్మ, గణేష్, ఆదిరెడ్డి సతీమణి చంద్రకళ,అబ్రహం, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వినతులు ప్రజల వంతు పరిష్కారం నా వంతు

బాధితులకు బాసటగా నిలిచిన ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

ప్రజా దర్బార్ వినతులపై ప్రజల్లోకి సర్వోత్తమ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట**

సమస్యలపై వినతులు అందజేయడం ప్రజల వంతు వాటి పరిష్కారం నా వంతు అంటూ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రజాదర్బార్లో ప్రజలనుంచి వచ్చిన వినతులపై స్పందించారు. ప్రజా సమస్యలను ప్రజల మధ్యే పరిష్కరించేందుకు ప్రజల్లోకి వెళ్లారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డు తాళ్లగడ్డ ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల వెనుక భాగంలో ఉన్న వివాదాస్పద భూమిని ప్రజల విన్నపం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది , మున్సిపల్ అధికారులతో కలిసి సర్వోత్తమ్ రెడ్డి పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకొని తగిన విచారణ చేసి చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రజల విన్నపాన్ని మన్నించి తమ సమస్యను పరిష్కరించేందుకు భూమి వద్దకు వచ్చిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, కౌన్సిలర్ రాపర్తి శ్రీను, మాజి కౌన్సిలర్ అనంతుల యాదగిరి, నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

డివిజన్ మొదటి స్థానంలో 591 మార్కులతో నిలిచిన విద్యార్థి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ సెమీర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సయ్యద్ అబ్దుల్ విద్యార్థి 2025 -26 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షల ఫలితాలలో591/600 మార్కులు సాధించి దేవరకొండ డివిజన్ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా విద్యార్థిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం క్యాంపు కార్యాలయంలో శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ మొదటి స్థానాన్ని సాధించి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చాడని తెలిపారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఎస్పిఆర్ పాఠశాల యజమాన్యానికి తల్లిదండ్రులకు సైతం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పొట్టుముత్తు మహేష్, వాస శ్రవణ్, చెన్నూరు లింగం, తో పాటు దేవరకొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ తదితరులు ఉన్నారు.




# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ హయత్ నగర్ పాఠశాల విద్యార్థినుల ప్రభంజనం

**హయత్ నగర్ నీలగిరి వార్త ఏప్రిల్ 29**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ హయత్ నగర్ బాలికల పాఠశాల విద్యార్థినులు బుధవారం రోజు విడుదలైన పదో తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. మొత్తం 57 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా వంద శాతం విద్యార్థినులు ఉత్తీర్ణులైనారు. 600 మార్కులకు శ్రీజ 584, అలేనా 579, ఎస్కే మస్తానా 570 మార్కులు సాధించారు. అదేవిధంగా 57 మంది విద్యార్థినులో 500 పైగా మార్కులు 28 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవి రెడ్డి జ్యోతి , కోఆర్డినేటర్ డి. నవనీత మాట్లాడుతూ విద్యార్థినులు కృషి,ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వం తల్లిదండ్రులు సహకారంతోనే ఈ విజయాలు అసాధ్యమైయి అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. విద్యార్థినులు భవిష్యత్తు విజయవంతంగా ఉజ్వలంగా





# ఆసరా పింఛన్లలో 'చిల్లర' దారి మళ్లింపుపోస్ట్‌మ్యాన్ చేతివాటంపై లబ్ధిదారుల నిరసన

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 29:**

మండలంలోని తుమ్మలపల్లి లో ప్రభుత్వం పేదలు, వృద్ధులు మరియు వికలాంగుల సామాజిక భద్రత కోసం అందిస్తున్న 'ఆసరా' పింఛన్ల పంపిణీలో క్షేత్రస్థాయి అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. లబ్ధిదారులకు అందాల్సిన పూర్తి మొత్తంలో 'చిల్లర' దొరకలేదనే సాకుతో పోస్ట్‌మ్యాన్ తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ నిరుపేదల సొమ్మును కాజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి లబ్ధిదారునికి రూపాయితో సహా లెక్కించి ఇవ్వాల్సి ఉండగా, ఈ గ్రామంలో మాత్రం పంపిణీ ప్రక్రియ అందుకు విరుద్ధంగా సాగుతోంది.

వృద్ధులు మరియు వితంతువులు: వీరికి ప్రభుత్వం నెలకు 2,016 రూపాయల పింఛన్ కేటాయించగా, సదరు పోస్ట్‌మ్యాన్ కేవలం 2,000 రూాయలు మాత్రమే ఇస్తున్నారు. లబ్దిదారుల పుస్తకంలో పూర్తిగాఇస్తుతునట్లు రాయడం జరిగినది మిగిలిన 16 రూపాయలను చిల్లర లేదనే సాకుతో తన వద్దే ఉంచుకుంటున్నారు. వికలాంగులకు అందాల్సిన 4,016 రూపాయలలో కేవలం 4,000 రూపాయలు మాత్రమే పంపిణీ చేస్తూ, ఇక్కడ కూడా 16 రూపాయలను కోత విధిస్తున్నారు.గ్రామంలో 162 మంది పింఛన్ దారులు ఉండటంతో, ఒక్కొక్కరి వద్ద 16 రూపాయల చొప్పున వసూలు చేస్తే, నెలకు వేల రూపాయల సొమ్ము అక్రమార్కుల పాలవుతోంది. నగదు తక్కువ ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నిస్తే, పోస్ట్‌మ్యాన్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, వచ్చే నెలలో ఇస్తానంటు కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్క రూపాయి కూడా ఎంతో విలువైన నిరుపేదల సొమ్మును ఇలా అక్రమంగా కాజేయడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత మండల అధికారులు మరియు పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. పింఛన్ పంపిణీలో పారదర్శకత ఉండేలా చూడాలని, అక్రమాలకు పాల్పడుతున్న పోస్ట్మాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.





# మొదటి సంవత్సర వివాహ వేడుకలలో పాల్గొని


వధు వరులను ఆశీర్వదించిన

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బార్వాది నరేందర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఎకమామిడి గ్రామంలో వధు వరులను ఆశీర్వదించిన గ్రామ మాజీ ఎంపీటీసీ పురుషోత్తం చారి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నరేందర్ రెడ్డి. మంజుల. వార్డు మెంబర్లు రాధిక గోపాల్, బద్రి, వీరితోపాటు పళ్ళు కార్యకర్తలు నాయకులు పాల్గొని మొదటి పెళ్లి రోజు జరుపుకున్న మధువరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,పార్టీ నాయకులు ముక్కు రవికుమార్, ముక్కు నర్సింగరావు, డీలర్ శ్రీనివాస్, పత్తి రాజు, షేక్ సర్వర్, సాజిత్, బట్ట రవి, ముక్కు కుమార్, గడ్డం రాజేందర్, ముక్కు కుమార్, యూనిస్, సుందర్ రాజ్, మహేందర్, ప్రభు, సలావుద్దీన్, ముక్కు ప్రసాద్, తల్లిదండ్రులు. పన్నెల కిష్టయ్య నాగమణి, సుందర్ రాజ్ వినోద, ఆర్ కృష్ణ కవిత, రమేష్ విజయ, ప్రమోద్ కుమార్ సుస్మిత,తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం టి.పి.సి.సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

ఇంటికి సంబంధించిన వంట సామాగ్రి అందించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**


కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని ఇస్రోజివాడి గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటికి సంబంధించిన వంట సామాగ్రి అందించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి,మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ద్వారా నిరుపేదలకు అండగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నారు సొంత స్థలం లేని వారికి ఇల్లా నిర్మాణం కోసం త్వరలో ప్రభుత్వము ఒక ప్రకటన చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి,జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, సలీం, పిడుగు సాయిబాబా, చింతల రవీందర్ గౌడ్,గౌరీ నవీన్ కుమార్,నర్సొల్ల మహేష్, సుదర్శన్,కోటేశ్వర్ రాజశేఖర్, బండారి శ్రీకాంత్, గంగారం,మెహర్ బాబా,రాహుల్ , వార్డ్ మెంబర్, ప్రణీత్,అజీస్, శంకర్ ఉన్నారు.



# రామారెడ్డి మండల్ టాపర్ గా ఆకుల నయన శ్రీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రామారెడ్డి మండల్ టాపర్గా ఉప్పల్ వాయి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ ఆకుల నయన శ్రీ ఉప్పల్ వాయి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన విద్యార్థిని ఆకుల నయన శ్రీ 581 మార్కులు సాధించి రామారెడ్డి మండల టాపర్గా నిలిచింది. ఈసందర్భంగా ఆకుల నయన శ్రీ మాట్లాడుతూ ఉప్పల్ వాయి హై స్కూల్ లో చదువుతూ నాకు 581 మార్కులు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ మార్పులు రావడానికి మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.





# ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లావ్యాప్తంగా భరోసా బృందం విస్తృత అవగాహన సదస్సులు

మహిళల భద్రత, రక్షణ చట్టాలపై ప్రజలకు మరియు ఉద్యోగులకు అవగాహన

సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని భరోసా బృందం సూచన

ఆపదలో ఉన్నప్పుడు అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక '99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళిక'లో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగంలోని భరోసా బృందం జిల్లావ్యాప్తంగా పలు కీలక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. కామారెడ్డి పట్టణంలోని సెట్విన్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్, విశాల్ షాపింగ్ మాల్ మరియు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణాలలో నిర్వహించిన ఈ సదస్సుల్లో భరోసా బృందం సభ్యులు పాల్గొని ప్రజలు, ఉద్యోగులు మరియు విద్యార్థులకు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రధానంగా లింగ సమానత్వం, భరోసా కేంద్రం అందించే ఉచిత సేవలు, గృహ హింస రకాలు మరియు పోక్సో చట్టంపై వివరించారు. అలాగే పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోష్ యాక్ట్-ాష్--2013) మరియు సంస్థల్లో ఉండే అంతర్గత ఫిర్యాదుల కమిటీల పనితీరుపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించవద్దని భరోసా బృందం సూచించింది. ఫోటో మార్ఫింగ్, సైబర్ బెదిరింపులు లేదా ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని కోరారు.ఆపద సమయాల్లో షీ టీమ్స్ సహాయం కోరాలని సూచిస్తూ.. 1098, 112 మరియు డయల్ 100 వంటి అత్యవసర నంబర్ల ప్రాముఖ్యతను తెలియజేశారు.భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 350 మందికి పైగా పాల్గొనగా, మహిళలు మరియు పిల్లల భద్రతపై సమాజంలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని వారు పేర్కొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ ను సన్మానించిన బసవ సంక్షేమ సమితి అధ్యక్షుడు కల్వ మల్లికార్జునప్ప.

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్. వాసవి చిట్ పశీడ్ కార్యాలయంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ నుసన్మానించిన్న బసవ సంక్షేమ సమితి అధ్యక్షుడు కల్వ మల్లికార్జునప్ప. అనంతరం బసవ కృప రజోత్సవ ప్రత్యేక సంచిక ను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రముఖ వ్యాపారవేత బండారి రమేష్, అందజేశారు.



# కాంగ్రెస్ మహిళా బిల్లు కు అడ్డుకున్న సందర్భంగా బిజెపి భారీ మహిళా ఆగ్రహ ర్యాలీ

**సంగారెడ్డి నీలగిరి వార్త..**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుంది అని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మహిళా ఆగ్రహర్యాలీలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఆగ్రహ యాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, రాష్ట్ర నాయకురాలు ఉమారాణి, కౌన్సిలర్ విజయలక్ష్మి అతిథులుగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ నుండి బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు నందరెడ్డి, రాఘవేందర్ రెడ్డి భారతి నగర్ బిజెపి మహిళా మోర్చా సభ్యులు భారతీ నగర్ డివిజన్ నుండి కంజర్ల సునంద, రాజేశ్వరి, గీత ,మధు, మల్లేశ్వరి, అనిత, లక్ష్మి , స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున డివిజన్ నుండి మహిళలు పాల్గొనడం జరిగింది.




# పల్లె పల్లెకు బీసీ వాదం బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం

## భేరి రామచంద్ర యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

పల్లె పల్లెకు బీసీ వాదం బీపీ మండల్ 40 సిఫారసులు అమలుకై పోరాటం అనే నినాదంతో పోరాటం చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. పార్లమెంట్లో ఓబీసీ బిల్లు ప్రవేశపెట్టాలి రెండు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీ సామాజిక చట్టం ను వెంటనే అమలు చేయాలి కేంద్రంలో ఓబీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి బీసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాధించుకునేందుకు ప్రతి గ్రామంలో బీసీలు సంఘటితం అవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక సంఘాల అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.



# నాగార్జున హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని నాగార్జున ఉన్నత పాఠశాల రాయదుర్గం( దర్గా) విద్యార్థులు బుధ వారం రోజు విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 600 మార్కులకు బి.వైష్ణవి 586 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. శివంగి పాటిల్ మనో 583, ముత్యాల సి.చరణ్ 583 మార్కులతో రెండో స్థానంలో నిలువగా, మూడవ స్థానంలో టి.అక్షర 575 మార్కులు సాధించింది. వీరి తల్లి దండ్రులు చిన్న చిన్న వృత్తులు చేసుకొంటూ పిల్లలను కష్టపడి చదివించు కుంటున్నారని, కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ఈ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారనీ విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఎ. నిత్య, పి.సాత్విక లు 570 మార్కులు సాధించి 4వ స్థానంలో నిలిచారు. పాఠనాల కరస్పాండెంట్ ఏ. భరత్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుందర , ఉపాధ్యాయులు విద్యార్థులను, వారి తల్లి దండ్రులను అభినందించారు. ఉపాధ్యాయుల అంకితమైన విద్యా బోధన, విద్యార్థుల పట్టుదల, కృషి వల్లే మంచి ఫలితాలు సాధించారనీ భరత్ కుమార్ తెలిపారు.




# ఏక్ మామిడి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థినిలు సత్తా చాటారు

## మండల్ టాపర్ గా నిలిచిన.

## పన్నెల. వెన్నెల మొదటి స్థానం

## గౌండ్ల. వైష్ణవి రెండవ స్థానం

### హర్షం వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయురాలు. శివ ప్రియ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఎస్ఎస్సి ఫలితాలలో టాపర్లుగా అద్భుతమైన ప్రతిభ కనబరిచిన.నవాబుపేట్ మండలంలోని ఏక్ మామిడి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో చదువుతున్నలో పదవ తరగతి విద్యార్థులు మొత్తం 11 మంది పాస్ అవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు శివప్రియ తెలిపారు మండలంలోని గ్రామ జడ్పీహెచ్ హైస్కూల్ నుండి మొదటి స్థానంలో పన్నెల. వెన్నెల. తండ్రి రవికుమార్ కూతురు 544 మార్కులు సాధించడం ఎంతో గర్వకారణం అని అదే విధంగా గౌండ్ల వైష్ణవి తండ్రి జనార్దన్ కూతురు 501. మార్కులు సాధించడం వీరితోపాటు మరొక తొమ్మిది మంది పాస్ అవ్వడం ఎక్ మామిడి స్కూలుకు గర్వకారణం అని తెలిపారు. మునుముందు ప్రభుత్వ స్కూళ్లలో మరింత ఉన్నత విద్యను తీసుకువచ్చి మంచి పేరు తెచ్చే విధంగా విద్యనందిస్తామని. ఉపాధ్యాయులు. ఏ లక్ష్మి నరసమ్మ, జీవశాస్త్రం, జిపి రాజ్. ఇంగ్లీష్ టీచర్, కె,గీతా నందిని హిందీ టీచర్, పి మల్లేశం. భౌతిక శాస్త్రం, బి విజయ జ్యోతి. సాంఘిక శాస్త్రం, కె రాజేందర్ రెడ్డి తెలుగు టీచర్, బి శ్రీనివాస్ గణిత శాస్త్రం. వీరందరూ విద్యార్థి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# జిల్లా లో పెట్రోల్,డిజిల్ కు ఎలాంటి కొరత లేదని , వాహనదారులు, ప్రజల కు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నందు పెట్రోల్ పంపుల యాజమాన్యంతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా, ధరల ప్రదర్శన, మరియు వినియోగదారులకు అందిస్తున్న సేవల నాణ్యతపై జిల్లా కలెక్టర్ పెట్రోల్ పంపుల యాజమాన్యంతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇంధన సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ లోపాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలను స్పష్టంగా ప్రదర్శించడం, వినియోగదారులకు సరైన కొలతలతో ఇంధనం అందించడం, మరియు ఎటువంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా లో ఉండే పెట్రోల్ పంపుల వద్ద తహసిల్దార్, పోలీస్ సిబ్బంది తో కమిటి ఏర్పాటు చేసి అన్ని పెట్రోల్ పంపుల వద్ద పర్యవేక్షణ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. వినియోగదారులకు మర్యాదపూర్వక సేవలు అందించడం పై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో అడిషనల్ ఎస్ పి రాము నాయక్, డి ఎస్ ఓ సుదర్శన్, ఆర్ టి ఓ వెంకట్ రెడ్డి, పెట్రోల్ పంపుల యజమానులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అర్కతల గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా చేస్తాం

## గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని ఇండ్లకు తక్కువ నీరు రావడంతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

### గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబు పేట్ మండల పరిధిలోని అర్క తల గ్రామంలో కొన్ని వార్డుల్లో మిషన్ భగీరథ నల్లని నీళ్లు తక్కువ రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారని. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వాటర్ సప్లై మెకానిక్ షెడ్యూల్ పిలిపించి వర్క్ చేయించడం జరిగిందని అన్నారు అదేవిధంగా ఒక్క మెయిన్ లైన్ పెద్ద పైపుకు 9 లైన్లు ఇవ్వడంతో ఒక ఏరియా 200 కలెక్షన్ ఒకే ఉండడంతో మిషన్ భగీరథ నీళ్ల సమస్య వస్తుందని తెలిపారు దీని దృష్టిలో ఉంచుకొని పురాతనలో ఉన్న పెద్దవాళ్ళకు మిగతా వాళ్లను డమ్మీ చేసి సపరేట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. వెంటనే మిషన్ భగీరథ వాటర్ సమస్యలు తీర్చి ప్రతి ఇంటికి సరిపడా నీళ్లు వచ్చేటట్లు చేస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు. దీనితోపాటు గ్రామంలోని నర్సరీలో జామ దానిమ్మ కరివేపాకు లాంటి అవసరమైన మొక్కలను పచ్చదనంగా పెంచుతున్నామని తెలిపారు. మొక్కలు వాడిపోకుండా ప్రతిరోజు నీళ్లు పట్టిస్తున్నామని అన్నారు





# పెద్ద అంబర్పేట్ లో ఘనంగా వెల్ బ్రో కంపెనీ ఎలక్ట్రికల్ షోరూం ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 29):**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పెద్ద అంబర్పేట్ ,లక్ష్మారెడ్డి పాలెం ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన వెల్ బ్రో ఎలక్ట్రికల్ షో రూమ్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వెల్ బ్రో కంపెనీ ఎలక్ట్రికల్ షోరూం ను ప్రముఖ సినీ నటుడు కంపెనీ ఎండి లోహిత్ కుమార్, పెద్ద అంబర్పేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణారెడ్డి, నిర్వాహకులు మల్లేపల్లి రామచంద్ర రెడ్డి వికలాంగుల సంఘం నాయకులు నల్గొండ శ్రీనివాస్ కలిసి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎండి లోహిత్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా ఎలక్ట్రికల్ వాహనాలదని ఆ దిశగా ప్రతి ఒక్కరు ముందుకు అడుగులు వేస్తూ వారి జీవితంలో ఎలెక్ట్రికల్ వెహికల్ సోలార్ ఒక భాగంగా చేసుకోవాలని లాభాపేక్షిత కాకుండా విలువలతో కూడిన వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకొని వినియోగదారులకు మంచి సేవలను అందించిన వారం అవుతామని ఇటీవల పెట్రోల్ డీజిల్ ధర కొరకు తో వాహనాలను మూలకు పడేసే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని, పెట్రోల్ డీజిల్ ధరలతో పోలిస్తే ఎలక్ట్రికల్ వాహనాలు ఖర్చు తక్కువ అని ,సేల్స్ తో పాటు నమ్మకమైన సర్వీసును వినియోగదారులకు అందించాలని ఎండి లోహిత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల కుటుంబ సభ్యులు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో కామారెడ్డి జిల్లా ప్రభంజనం

## 97.47% ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే ముందంజ

## 191 పాఠశాలల్లో 100% ఫలితాలు

## గతేడాది కంటే 2.82% ఉత్తీర్ణత పెరుగుదల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మార్చి–2026లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో కామారెడ్డి జిల్లా 97.47% ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచనలు, సలహాలు, నిరంతర మార్గదర్శకత్వంతో జిల్లాలోని 191 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అంకితభావంతో చేసిన కృషి, విద్యార్థుల క్రమశిక్షణ ఫలితంగా గతేడాదితో పోలిస్తే 2.82% ఉత్తీర్ణత శాతం పెరిగింది. జిల్లా స్థాయి టాపర్స్:తో ద్వితీయ స్థానం, బి. శ్రీ మహర్షి 587 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థిని ఎం. సుదీక్ష 587 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల టాపర్స్: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ప్రణవి 582 మార్కులతో ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంగంపల్లి విద్యార్థిని ఎం. సౌందర్య 580 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, దోమకొండ విద్యార్థిని ఎస్. భవాని 578 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ "విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఘనత సాధ్యమైంది. 100% ఫలితాలు సాధించిన పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, మెరిట్ విద్యార్థులకు నా అభినందనలు. వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాల కోసం ఇప్పటినుంచే ప్రణాళికతో ముందుకు వెళ్దాం" అని పిలుపునిచ్చారు. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి రాజు ను, ఇతర విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.



# ఎస్ ఎస్ సి ఫలితాల్లో సత్తా చాటిన మైనారిటీ పాఠశాల విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ మంచి మార్కులతో 100శాతం పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్ తెలిపారు. 14 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని, 18 మంది విద్యార్థులు 450 నుండి 500 వరకు మార్కులు సాధించారన్నారు. పాఠశాలకు చెందిన సయ్యద్ అనస్ అనే విద్యార్థి అత్యధికంగా 559 మార్కులు సాధించడం గర్వకారణం అన్నారు. అలాగే పాఠశాలకు చెందిన నందీశ్వర్ 536, అరవింద్ 532, అర్షద్ 520, ఎం.డి అనస్ 519 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ షరీఫ్ ఉపాధ్యాయ బృందాన్ని , విద్యార్థులను అభినందించారు. పాఠశాలలో 5వ తరగతిలో పూర్తి సీట్లకు 6 నుండి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయన్నారు. ముఖ్యంగా మైనారిటీ తల్లిదండ్రులు తమ విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాదారంలో క్షయ నియంత్రణ దినోత్సవం సందర్భంగా మెడికల్ క్యాంపు






## టీబీ ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా గ్రామస్థులకు ఉచిత నిర్ధారణ పరీక్షలు -- అందరూ ఉపయోగించుకోవాలని వైద్యుల సూచన

నీలగిరి వార్త:

క్షయ నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదారం గ్రామ పంచాయతీలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, మాదారం గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, మెడికల్ ఆఫీసర్ ఝాన్సీ రాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సత్తయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే బీపీ, షుగర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారు కూడా క్యాంపుకు వచ్చి పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎస్టీ యూసీ ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, హెల్త్ సూపర్వైజర్ తార, ఏఎన్ఎంలు, టెక్నీషియన్స్, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో

# ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు ప్రక్రియ చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నీలగిరి వార్త:

జిల్లా ప్రజలు జనగణన--2027లో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ నమోదు (Self Enumeration) ప్రక్రియను తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన--2027, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జనగణన దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, జనాభా గణాంకాల ఆధారంగానే ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ విధానాలను రూపొందిస్తాయని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొని సరైన సమాచారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జనగణన ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన (HLO)" కార్యక్రమాన్ని చేపట్టి, మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని చెప్పారు. రెండో దశ జనాభా గణనను 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో ప్రజలకు "సెల్ఫ్ ఎన్యుమరేషన్" సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు https://se.census.gov.in పోర్టల్ ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలు సహా మొత్తం 33 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. నమోదు పూర్తైన అనంతరం లభించే 11 అంకెల SE ID ను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వీయ నమోదు పూర్తి చేసిన కుటుంబాలు మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు SE ID చూపిస్తే సరిపోతుందని, దీంతో గణన ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ జీవరత్నం, డీపీఆర్వో విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే





జయశంకర్ భూపాలపల్లి. ఏప్రిల్ 29, నీలగిరి వార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి రూరల్ మండలంలోని మోరంచపల్లి గ్రామంలో మరియు గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో పి.ఎ.సి.ఎస్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389/- రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి.ఎస్. ఓ,డి ఎం,సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి కాంగ్రెస్ నాయకులు హాజరు.

నీలగిరి వార్త:

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వీరగోని సంతోష్ కి ఐటి శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇంటి ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేసుకోవడం జరిగింది .కార్యక్రమానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు. లక్కం ప్రభాకర్ ఆకోజ్ అశోక్ మూగ రవీందర్. వీరగోని తిరుపతి గౌడ్ మరియు వార్డు సభ్యులు వీరగోని అంజి యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి కుమార్ యాదవ్, వీరగోని అనిల్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మంత్రి ఉత్తంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## ఓటమి ఎరగని నాయకుడు ఉత్తం

నీలగిరి వార్త:

.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని ఆయన పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ రక్షణలో సేవలందించి, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ఆయనపై అసత్య ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కోదాడ హుజూర్నగర్ లో తిరిగే ప్రసక్తే లేదని పార్టీ క్యాడర్ ఆగ్రహంతో ఉన్నదని అన్నారు ఈ వ్యవహారంపై కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నరసింహారెడ్డి పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య ఎన్ ఎస్ యు ఏ మండల అధ్యక్షులు నూక పొంగ మణికంఠ , చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె సొందుమియా, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు అమృనాయక్, ఎస్సీ సెల్ మండల నాయకులు వంగూరి రమేష్, సుల్తాన్, అచ్చయ్య , భద్రం రాజు , పిచ్చయ్య, జానకి నగర్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ రిజల్ట్స్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ (కపిల్ బాల కుటీర్) విద్యార్థినిల ప్రతిభ..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం గాయత్రి నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆశ్రమ విద్యార్థినిలు ప్రతిభ కనపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గజ సింగవరం గ్రామానికి చెందిన ఉమారెడ్డి నిశ్విత విద్యార్థిని కపిల్ బాల కుటీర్ ఆశ్రమంలో నివాసము అంటూ శ్రీ సరస్వతీ శిశు మందిర్లో 10వ తరగతి విద్యనాభ్యసించి 570 మార్కులతో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. అలాగే కపిల్ బాల కుటిర్ ఆశ్రమంలో ఉంటూవిద్యను అభ్యసించిన శ్రీలక్ష్మి 562 మార్కులు, స్మైల్ శ్రీ 517 మార్కులు, ఆకాంక్ష 493 మార్కులు, వనజ 391 మార్కులు సాధించారు. ఈ పాఠశాల ఫస్ట్ ర్యాంక్ విద్యార్థిని ఉమా రెడ్డి నిశ్విత మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తాను సాధించిన ఈ విజయం పట్ల ఆనందంగా ఉందన్నారు. గజ సింగవరం వంటి చిన్న గ్రామం నుండి వచ్చి, ఆశ్రమంలో ఉంటూ చదువుకుంటున్న తనకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థ అండగా నిలిచిందని, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంచిన నా గురువులకు, నాపై నమ్మకం ఉంచిన పెద్దలందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదువుకుని బ్యాంక్ మేనేజర్ కావాలన్నదే నా బలమైన సంకల్పం ఉందని,ఆ బాధ్యతాయుతమైన పదవిని చేపట్టి, నా తల్లిదండ్రులకు, నా గ్రామానికి , తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్‌కు మంచి పేరు తీసుకువస్తానని ఉమా రెడ్డి నిశ్విత అన్నారు.

## మేయర్, డిప్యూటీ మేయర్ కమిషనర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండి ముజీబ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ,కో ఆప్షన్ మెంబర్ గా బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర నేత ముజీబ్ (మాతృమూర్తి) ఎన్నికైన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లను బుధవారం రోజున ముజీబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు బల్బీర్ సింగ్ పాల్గొన్నారు.





## 2026 ఫలితాల్లో కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు 2026 పదవ తరగతి (రాజ) ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల పేరును నిలబెట్టారు. క్రమశిక్షణతో కూడిన విద్య మరియు ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ వల్లే ఈ ఘనవిజయం సాధ్యమైందని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.
టాప్ స్కోరర్లు మరియు వారి వివరాలు:పాఠశాల విద్యార్థులలో అత్యధికంగా ఎం. మధు శ్రీ 583/600 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ఆమెతో పాటు మరికొందరు విద్యార్థులు సాధించిన మార్కులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:ఎం. మధు శ్రీ: 583,కె. వేణు: 581,కె. శశ్విత: 557,ఎన్. అంజలి: 554,ఎస్. లక్ష్మి ప్రసాద్: 546,ఏ. కాజల్: 523, వికాస్ రాజ్ - 517, సాత్విక్ - 509, హర్షిత - 505 మార్కులు సాధించారు.మొత్తంగా 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9 మంది విద్యార్థులకు 500 పైచిలుకు మార్కులతో పాటు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల బోధనా పటిమకు ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించింది.







## అనంతపల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలక వర్గం

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని సీతారాముల స్వామి వారి కృపలో పాల్గొన్నారు వారితో సర్పంచ్ లు బొజ్జ మల్లేశం దూది రజిత శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు నాగం కుమార్ చింతపంటి రామస్వామి నేతికుంట జలపతి ముస్కు ముకుంద రెడ్డి అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ కవ్వంపెల్లి కళ్యాణ్ జోగినిపెల్లి ప్రవీణ్ కంబాల సతీష్ కంబాల లక్ష్మీ మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ ఐతం అంజయ్య మరియు గసికంటి మల్లయ్య ఐతం శంకరయ్య సలేంద్ర రాజయ్య తోట్ల కృష్ణ బుర్ర రవి గసికంటి కనకరాజు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు అన్నదానం కళ్యాణం మరియు యజ్ఞం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనంతపల్లి గ్రామ ప్రజలు వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## పదో తరగతి ఫలితాల్లో వేదం విద్యార్థుల ఘన విజయం

### 588/600 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రతిభ..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**




స్థానిక రాంనగర్‌లోని వేదం ఉన్నత పాఠశాల విద్యార్థులు 2026 పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు.కొత్తపల్లి లాస్య 600లో 588 మార్కులు సాధించిలి రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాన్ని నమోదు చేసింది. 500కు పైగా మార్కులు 8 మంది విద్యార్థులు ,ఎం. సాహితి, ఆర్. శ్రీహిత, ఎస్. శరణ్య, జి. జయంత్, కె. సాయి శివాని, ఎన్. రిషిక్ ప్రసాద్, ఎన్. నిక్షిత్ తదితరులు) సాధించగా, 400కు పైగా మార్కులు 14 మంది విద్యార్థులు పొందారు.సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పరీక్షలు, మోటివేషనల్ క్లాసులతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు.తక్కువ ఫీజులతోనే అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా వేదం పాఠశాల కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

## అనంతపల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మండల నాయకులు

### అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలక వర్గం

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సర్పంచ్ లు మరాఠీ మల్లిక్ కొక్కుల నరేష్ చిలుక అంజి బాబు చందుర్తి మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య జలగం కిషన్ రావు చిలుక పెంటయ్య దుమ్మ అంజయ్య గసికంటి కిషన్ ఇస్మాయిల్ బైరగోని రమేష్ బోడిగే అనిల్ పాల్గొని సీతారాముల స్వామి వారి కృపలో పాల్గొన్నారు అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ వార్డు సభ్యులు స్వర్గం కిరణ్ కవ్వంపెల్లి కళ్యాణ్ జోగినిపెల్లి ప్రవీణ్ కంబాల సతీష్ కంబాల లక్ష్మీ మొగ్గయ్య ఐతం లహరి శ్రీనివాస్ ఐతం అంజయ్య మరియు అనంతపల్లి బిఆర్ఎస్ నాయకులు ఐతం మహేష్ అనంతుల మోహన్ ఐతం అంజయ్య జువ్వాడి మధుసూదన్ రావు ఐతం హరీష్ ఐతం నర్సయ్య ఐతం తిరుపతి మరియు బీజేపీ నాయకులు సిరికొండ శ్రీనివాస్ చిర్రం తిరుపతి పేరుక గంగరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు అన్నదానం కళ్యాణం మరియు యజ్ఞం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనంతపల్లి గ్రామ ప్రజలు వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# సేవ చేయడంలోనే అనందం

### అన్ని దానాల్లో నీటి దానం గొప్పది

### తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

అందరూ సేవాభావం అలవర్చుకుంటే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ గీసులాల్ జైన్ తెలిపారు. నల్లకుంట శంకర మఠం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో బుధవారం పాదచారులకు కొర్ర ఉప్మా, మంచినీరు, రస్నా, మజ్జిగ, అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటిదానం ఎంతో గొప్పదని, నిత్యం రద్దీగా ఉండే నల్లకుంట శంకరమఠం వద్ద వేసవికాలంలో మంచినీరు అందిస్తున్న నిర్వహకులను ఆయన అభినందించారు. చలివేంద్ర ప్రారంభించిన మార్చి 27వ తేదీ నుంచి గత 35 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహాకులను ఆయన ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గాయాత్రి మహిళా వాకర్స్ క్లబ్, నల్లకుంట, హ్యాపీ వాకర్స్ క్లబ్, బాగ్ లింగంపల్లి, అవోపా హైదరాబాద్ పాలక వర్గం ప్రతినిధులు



పాల్గొన్నారు.

## కారు పల్టీ. ముగ్గురు కు తీవ్ర గాయాలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రోడ్డు ప్రమాదంలో కారు పల్టీకొట్టిన ఘటన లో ముగ్గురు కు తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.
సూర్యాపేట జిల్లా, హుజుర్నగర్ కు చెందిన రావులపాటి జగదీష్, ఆహల్యరాణి, శ్రీలత లు కారు లో హుజుర్నగర్ నుంచి కారులో ఖమ్మం బయలుదేరారు. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి శివారు వద్ద కు రాగానే ఎదురుగా గడ్డి ట్రాక్టర్ దగ్గర గా రావటంతో సడన్ బ్రేక్ వేశారు. దీంతో కారు పల్టీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు హైవే అంబులెన్స్ ద్వారా తీసుకొచ్చారు. వైద్యులు ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.




## నేలకొండపల్లి మండలం లో 80.26 శాతం ఉత్తీర్ణత.







**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లోని పదో తరగతి ఫలితాలలో 90.26 శాతం ఉత్తీర్ణేత సాధించారు. మొత్తం పదో తరగతి 421 మంది కి గాను 280 ముంది ఉత్తీర్ణీత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 115 మందికి గాను, 270 మంది ఉత్తీర్ణత తో 80.14 శాతం సాధించారు. బోదులబండ ఉన్నత పాఠశాలలో 16 మంది 10 మంది తో నూరు శాతం ఉత్తీర్తీన సాధించారు. ఎవర్స్కీన్, రైనత్య భారతి పాఠశాలలు నూరు శాతం సాధించాయి. కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ను చెందిన 9000/-మార్కులకు గాను, కె. సాయి అశ్విత 578 అత్యధిక మార్పులు సాధించింది. సింగారెడ్డి గురుకుల పాఠశాలలో 79 మంది 76 ఉత్తీర్ణీత సాధించారు. వారిలో ఉషాక్షి 500 మార్కులు జెస్సికా 500 మార్కులు సాదించారు. 30 మార్కులు 18మంది సాదించారు. మండలం లోని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు శుభాకాంక్షలు తెలిపారు.

### జన్మదిన సందర్భంగా నిరుపేద కుటుంబానికి.

## నిత్యవసర సరుకులు పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమై పేదరికంలో మగ్గుతున్న కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. హనుమకొండ పెద్దమ్మగడ్డలోని అక్షరకానికి చెందిన మియాపురం శ్రీకాంత్ చారి బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీ గ్రామానికి చెందిన మైదం ప్రవీణ్ మౌనిక కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. మూడు సంవత్సరాలుగా మంచానికి పరిమితమైన ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి సుశీల్, స్థానికుడు మంద స్వామి ఉన్నారు.




## గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**


గ్రేటర్ వరంగల్ నగరం లోని దేశాయిపేట్ బ్యాంకుకాలనీ లో గల గణపతి ఎర్లీ లెర్నింగ్ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో ఎంతో ముచ్చట గా కనిపిస్తూ, ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.స్కూల్లో చిన్న పిల్లలకు ఆటల ద్వారా విద్య బోధించడంతో పాటు అక్షరాలు, సంఖ్యలు మంచి అలవాట్లను నేర్పిస్తు పిల్లలలో సృజనాత్మకత సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అలాగే పిల్లల సంరక్షణ పరిశుభ్రత విషయంలో కూడా స్కూల్ యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ అనూష తెలిపారు. అలాగే పిల్లలను ప్రేమతో, ఆప్యాయంగా చూసుకుంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమలో క్లాస్ టీచర్లు భావనా, శ్రావణి, ఆసియా, నవ్య ఇతర సిబ్బంది కూడా పిల్లలను ఎంతో ఓపికగా చూసుకుంటూ విద్యను బోధిస్తున్నారు.స్కూల్లో అన్ని పండుగలను ఆనందంగా జరుపుకుంటూ, పిల్లల కోసం వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని యాజమాన్యం వెల్లడించింది. తమ పిల్లలను ఈ స్కూల్లో చేర్పించిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ, నిశ్చింతగా తమ పనులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు.




## సాయి మెరిట్ హైస్కూల్ లో విద్య కుసుమాల సందడి: పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత.

**ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 29,**

ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామంలో విద్యాకుసుమాలు వికసించాయి. స్థానిక సాయి మెరిట్ హై స్కూల్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది. ఈ ఏడాది పరీక్షలకు హాజరైన 31 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యుత్తమ మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించడం ద్వారా ఈ పాఠశాల మండలంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది.ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాలో బెజవాడ మానస 580 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె అడుగుజాడల్లోనే నడుస్తూ కోయ హేమ 571 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిద్దరితో పాటు మరో 16 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో మెరుగైన ఫలితాలు రావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ విజయోత్సాహంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య మరియు ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు స్పందిస్తూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల క్రమశిక్షణతో కూడిన బోధన, తల్లిదండ్రుల సహకారమే ఈ గెలుపుకు పునాదులని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.బోధనలో నిబద్ధతను చాటుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నారాయణ, నాగ బిక్షం, ప్రసన్న, శ్రీనివాస్ మరియు సాయి తమ శిష్యుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఫలితాల్లో మెరుగైన రికార్డులను సృష్టిస్తున్న సాయి మెరిట్ హై స్కూల్, ఈ ఏడాది కూడా తన విజయ పరంపరను కొనసాగించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డల ప్రతిభను చూసి గర్వంగా ఫీల్ అవుతున్నారు.




## వరంగల్ కమిషనరేట్ లో ముగ్గురు ఇన్స్పెక్టర్లకు డి.ఎస్పీలుగా పదోన్నతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీ దిగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందిన వారిలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న గొర్ల సీతారెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్పెక్టర్ బోలగాని శ్రీనివాస్ గౌడ్ వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మంది ఇన్స్పెక్టర్ లకు డిఎస్పీలుగా పదోన్నతి లభించింది.







## కిలా వరంగల్‌లో ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ లైన్స్ క్లబ్ (ఇంటర్నేషనల్) పక్షాన ఎం.సి.పి.ఐ.(యు) పార్టీ కిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 37వ డివిజన్లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ డాక్టర్ ఆకారపు రాజగోపాల్ పేదలకు ఉచిత వైద్య సేవలు అందించారు అవసరమైన మందులను హెల్త్ క్యాంప్ ద్వారా పేదలకు అందజేశారు లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారియర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో వందలాది మంది పేద ప్రజలు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నిరుపేదలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతోనే ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మధుమేహం (డయాబెటిస్), రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ.(యు) కిలా వరంగల్ ఏరియా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, వరంగల్ నగర కమిటీ కార్యదర్శి ఎ సాగర్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్ కరీమాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి ఐతమ్ నగేష్ అలాగే వరంగల్ నగర కమిటీ సభ్యులు, ఏరియా నాయకులు మాలి ప్రభాకర్, అప్పలపురి నర్సన్న, నల్లవెల్లి రవి, దారా శివ లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఈ శిబిరం విజయవంతం కావడానికి




సహకరించారు.వైద్య సేవలు శిబిరంలో ప్రముఖ వైద్యులు లయన్ డాక్టర్ ఎ. రాజ్ గోపాలబృందం రోగులకు స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ పార్టీకి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనగణన కు మెటీరియల్ అందజేత

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం జనగణన కు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మూడు రోజుల పాటు మండల కేంద్రంలో ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ లకు శిక్షణ అందించారు. బుధవారం ముగింపు సందర్భంగా వారికి మెటిరియల్ ను అందించారు. నేలకొండపల్లి డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు చేతుల మీదుగా సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాగారు జనగణన లో వెలాంటి తప్పిదాలు లేకుండా సమగ్రంగా క్షేత్ర స్థాయిలో రేపట్టాలని సూచించారు. ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయణంతో పాటు ప్రభుత్వం కు వందాలకు సేకరించాలని సూచించారు. మహా చుట్టం ను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యావంతులు, మేధావులు, యువకులు స్వీయ గణన చేసుకున్నప్పుడు అధికారులు ఇంటికి వచ్చినప్పుడు పత్రాన్ని చూపితే సరిపోతుందన్నారు. అందులో అడిగే 34 ప్రశ్నలకు సమాధానం సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఉపాద్యాయులు టి. వెంగళరావు. తొర్తి సురేష్, గోవిందరావు, హరిత, నాగేశ్వరరావు తదితరులు పాలుగోన్నారు..



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ప్రభుత్వ సహకారంతో సమగ్ర శానిటేషన్ అమలు.

**మేయర్ గుండు సుధారాణి.**

**శానిటేషన్ పద్ధతుల అధ్యయనానికి నేపాల్ హాబిటాట్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మునిసిపల్ అధికారుల బృందం నగర పర్యటన.**

**ముఖ్యమంత్రి సహకారం తో నగర సమగ్రాభివృద్ధి కృషి చేస్తున్నామన్న మేయర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రభుత్వ సహకారంతో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ)లో సమగ్ర శానిటేషన్ విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) మరియు బల్దియా సంయుక్త ఆధ్వర్యంలో నగరవ్యాప్త సమగ్ర పారిశుధ్యం, నాయకత్వ అభివృద్ధి, వాతావరణ మార్పులకు తట్టుకునే విధానాలపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా నేపాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మునిసిపల్ అధికారుల బృందం వరంగల్ నగరాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై నగరంలో అమలు చేస్తున్న వినూత్న శానిటేషన్ విధానాలను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, జీడబ్ల్యూఎంసీ అమలు చేస్తున్న సమగ్ర శానిటేషన్ విధానాలు, ఆధునిక వ్యర్థ నిర్వహణ చర్యలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. నగర అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణలో చేపడుతున్న వినూత్న చర్యలు, కీలక ప్రాజెక్టులను సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌ను హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారని, నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ప్రజల చిరకాల స్వప్నమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) ప్రాజెక్ట్‌కు ఇటీవల రూ. 5,725 కోట్ల నిధులు మంజూరు చేయడం కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తిచేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. నగరంలో ప్రతిరోజూ సుమారు 400 నుండి 500 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. ఈ వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం జీడబ్ల్యూఎంసీ పలు చర్యలు చేపడుతోందని, బయో మైనింగ్ కోసం సుమారు 30 ఎకరాలు కేటాయించి పాత వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను తొలగించగా, మిగిలిన సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులను త్వరలో పూర్తిగా నిర్వీర్యం చేయనున్నట్లు తెలిపారు. నగరంలో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) సమర్థవంతంగా పనిచేస్తోందని, వ్యర్థాల వర్గీకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలు విజయవంతంగా




కొనసాగుతున్నాయని తెలిపారు. తడి వ్యర్థాల నిర్వహణ కోసం బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ల ద్వారా పర్యావరణానికి హాని కలగకుండా శక్తి ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదనంగా, వ్యర్థాలను విద్యుత్ శక్తిగా మార్చే వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్ట్‌పై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వచ్చే నెలలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రణాళిక దశను అధికారికంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడంతో పాటు శక్తి ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. జాతీయ స్థాయిలో అమలవుతున్న ఆధునిక శానిటేషన్, వ్యర్థ నిర్వహణ విధానాలను వరంగల్ నగరంలో సమర్థవంతంగా అమలు చేయడానికి జీడబ్ల్యూఎంసీ కట్టుబడి ఉందని, నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, సుస్థిర అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ స్పష్టం చేశారు. ఈ సందర్శన సందర్భంగా నేపాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారుల బృందం జీడబ్ల్యూఎంసీ చేపడుతున్న శానిటేషన్ విధానాలు, వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను పరిశీలించి ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇతర నగరాలకు ఆదర్శంగా వరంగల్ అభివృద్ధి జరుగుతోందని అభినందించారు. ఈ సందర్భంగా అధికారుల బృందాన్ని మేయర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా. రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్లు గోల్కొండ శ్రీనివాస్, నరేందర్, ఆస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, అవినాష్, సిడబ్ల్యుఐఎస్ యుఎన్–నేపాల్ ప్రతినిధి బింటునా శ్రేష్ఠ, ఒడబ్ల్యూఎస్ఎస్‌బీ–ఒడిశా ప్రతినిధి ఇప్సితా బిశ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు ఎమ్. ఎల్. సీ. సారయ్య ఆధ్వర్యంలో తేనేటి విందు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం తూర్పు నియోజకవర్గంలోని తేనేటి విందు కార్యక్రమంలో వరంగల్ బస్ స్టేషన్ పరిధిలో రాంకీ యెశీక్లవ్ లో నిర్వహించడం జరిగిందని వరంగల్ ఈస్ట్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎమ్. డి. సలీం ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్. ఎల్. సీ. బసవరాజు సారయ్య, టీపిసిసి డెలికేట్ మెంబర్ టైగర్ నల్గొండ రమేష్, 20 వ డివిజన్ సీనియర్ కార్పొరేటర్ గుండేటి నరేందర్, బసవరాజు సారయ్య తనయుడు కార్పొరేటర్ బసవరాజు శిరీష –శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు మహిళా నాయకులు అందరూ తేనేటి విందు లో పాల్గొన్నారని వారు తెలిపారు.



# ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లతో పాటు ఒక కానిస్టేబుళ్ సస్పెండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, ఒక కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు పోలీస్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ, డబ్బు ఇవ్వని వారి ఇంటి పై దాడికి పాల్పడినందుకు గాను ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం. యాదగిరి సస్పెండ్ కాగా, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో మద్యం సేవించి నైట్ ఇంచార్జి విధులు నిర్వహించినందుకు హెడ్ కానిస్టేబుల్ టి. రాములు సస్పెండ్ అయ్యారు. అలాగే స్టేషన్ అధికారి ఇచ్చిన ఆదేశాలను అతిక్రమిస్తున్నందుకు గాను చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఓ రమేష్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో పదకొండవ రోజు.





**శరభ వాహన సేవ, పుష్పరథ సేవపై అమ్మవారి ఊరేగింపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్రప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో పదకొండవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత ఉదయం అమ్మవారికి శరభవాహన సేవ సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. అనేకమంది పెరిక కులస్తులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడినది. అనంతరం బలిహరణ జరిపి శరభవాహనసేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా భద్రకాళీ శరణం మమ శరభ శరభ అంటూ జరిపిన నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. తర్వాత శ్రీ మోటపలుకుల శ్రీనివాస్వర్మ–కృష్ణవేణి దంపతుల సౌజన్యంతో దాదాపు 1000 మంది భక్తులకు మహాన్నదానం ఏర్పాటు చేశారు. ఈ రోజు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పెరిక కుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మద్దా లింగయ్య పాల్గొనగా బ్రహ్మోత్సవములలో పాల్గొన్న పెరికకుల ప్రముఖులలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, కోకాపేట్ భవన్ చైర్మన్ సుందరి వీర భాస్కర్, అసోసియేషన్ అధ్యక్షులు సుందరి ఆనంద్, కేత విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కందుల సంధ్యారాణి, వరంగల్ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, న్యాయవిభాగ కన్వీనర్ అల్లం నాగరాజు, కుంచాల రఘు, బల్దూరి రవికుమార్, ప్రచార కార్యదర్శి బంధు శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు రామినేని రాజేష్ కుమార్, గౌరవ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, వరంగల్ అధ్యక్షులు అల్లం రాజేష్ వర్మ, గౌరవ అధ్యక్షులు బరుపటి గోపి, హనుమకొండ ప్రధాన కార్యదర్శి నల్లపు కోటేశ్వర్, కోశాధికారి బుద్దె గణేష్, శ్రీధర్ల ఈశ్వర్ కుమార్, అచ్చ జగదీశ్వర్, చిట్టిబొమ్మల బిక్షపతి, తీర్ధాల పురుషోత్తం, దొమ్మటి భాస్కర్, బిళ్ళ సుదర్శన్, వరంగల్ ప్రధాన కార్యదర్శి ఎంబాడి అమరేందర్, వనపర్తి ధర్మరాజు, బెడద వీర, వెంకటేష్ లు అనేకమంది పెరిక కులస్తులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల పెరిక కుల సంఘ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. సాయంకాలం అమ్మవారి పుష్పరథ సేవ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యవమున అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది.

# ఐక్యతతోనే అభివృద్ధి. పెరిక సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి బ్రహ్మోత్సవాలు.

**గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డె రవీందర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కుల సమాజం కలిగిన భారతదేశంలోనే పెరిక కుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెరిక కుల సంగీయులు సంఘాలకు, పార్టీలకు అతీతంగా ఐక్యమై పరస్పర సహకారంతో అభివృధి బాటలో నడవాలని గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డె రవీందర్ అన్నారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయంలో వడ్డే రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఆయన కుల సంగీయులను ఉద్దేశించి మాట్లాడారు. పెరిక కుల సంఘం రి.నెం: 891/2014, 757/2017 ఆధ్వర్యంలో శరభవాహన సేవ బుధవారం ఉదయం భద్రకాళి బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ దిడ్డి నరేందర్, కన్వీనర్ ఆచార్య వడ్డే రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనాయి. వరంగల్ పట్టణంలోని భద్రకాళి దేవాలయంలో ప్రతి ఏడాది జరిగే భద్రకాళీభద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత 14 సంవత్సరాలుగా పెరిక కులం ఐక్యతతో అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని, అందులో భాగంగా బుధవారం హస్తా నక్షత్ర వృషభ లగ్న పుష్కరాంశ ఉ. 7.37 ని.లకు ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభ, వాయిద్య మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక కుల సంఘ పెద్దలు, జిల్లా పెరికకుల సంఘం నాయకులు కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి భక్తుల గోత్రనామాలతో అర్చన చేసి పూజలు నిర్వహించారు. పెరిక కులం బి.సి వర్గాలలో ఒక సముచిత స్థానం పొందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాలలో పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయిని నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అచ్చె వినోద్ కుమార్, జిల్లా నాయకులు బెడిద అనిల్ కుమార్, బెడద వెంకన్న, దొంగరి శ్రీనివాస్, చిలుసాని రాజు పెరిక మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా గతంలో ప్రకటించిన విధంగా బుధవారం ప్రధానం చేయాల్సిన పెరిక కుల ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా వేసినట్లు గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ వడ్డె రవీందర్ తెలిపారు. ఇంటర్, ఐఐటి, మెడిసిన్ తోపాటు ఈరోజు ఫలితాలు వెలువడి అయ్యే పదవ తరగతి విద్యార్థులకు కలిపి ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని కమిటీ నిర్ణయించినందని తెలిపారు. ఇట్టి మార్పును విద్యార్థులు గమనించాలని, తదుపరి ప్రతిభా పురస్కారాల – 2026 బహుకరణ తేదీ త్వరలో తెలియజేస్తామని తెలిపారు.





# ఒకే మిల్లు..రెండు పేర్లు..!?

**'కనకదుర్గ ' పేరుతో ప్రభుత్వానికి లక్షల బాకీ.. ఇప్పుడు సాయి,సాయి శ్రీ అంటూ సరికొత్త దోపిడీ..!**

**సివిల్ సప్లై శాఖను తప్పుదోవ పట్టిస్తున్న రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు..!!**

నర్సంపేట నీలగిరి వార్త:

అతనో రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు.. కానీ అధికారులను తప్పుదోవ పట్టించడంలో ఆరితేరిన "మాఫియా డాన్". ఏజెన్సీ గ్రామమైన రాజుపేట శివారులో అక్రమ సామ్రాజ్యాన్ని నిర్మించాడు. ఒకే మిల్లును రెండుగా చూపిస్తూ ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తున్న (కనకదుర్గ) సాయి, సాయిశ్రీ రైస్ మిల్లు యజమాని బాగోతం ఇప్పుడు నర్సంపేట నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.

**కాగితాలపై రెండు.. క్షేత్రస్థాయిలో ఒకటి..!**

రాజుపేట శివారులో ఉన్నది కేవలం ఒక్క రైస్ మిల్లు మాత్రమే. కానీ రికార్డుల్లో మాత్రం అక్కడ రెండు మిల్లులు నడుస్తున్నట్లు సదరు అధ్యక్షుడు మాయాజాలం ప్రదర్శించాడు. గతంలో 'కనకదుర్గ రైస్ మిల్లు' పేరుతో ప్రభుత్వానికి లక్షల రూపాయల ఎగనామం పెట్టిన ఈయన, ఇప్పుడు తన పాచిక మార్చాడు. పాత పేరు మీద మచ్చ పడటంతో, అదే ప్రాంగణంలో "సాయి, సాయిశ్రీ"అంటూ కొత్త బోర్డులు తగిలించి సరికొత్త అవతారం ఎత్తటం ఇప్పుడు చర్చానీయాంశంగా మారింది.

**రేషన్ బియ్యం దొంగ..మారని నైజం**

గతంలో ఇదే మిల్లులో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిల్వలు దొరకడంతో అధికారులు మిల్లును సీజ్ చేశారు. అయితే, ఆ చేదు అనుభవం తర్వాత కూడా సదరు యజమాని తీరు మారలేదు. అధికారుల అండదం డలతోనో, లేక తనకున్న రాజకీయ పలుకుబడితోనో మళ్లీ పాత దందాను షురూ చేశాడు. పేదలకు చేంనీ రెండు మిల్లుల పేరుతో కోటా పొందుతున్న వైనం రైస్ మిల్లర్స్ రంగంలో చర్చానీయాంశంగా మారింది. కనకదుర్గ మిల్లు పేరుతో చెల్లించాల్సిన బారిపి, ఒకే మిల్లును రెండుగా చూపిస్తున్న మోసాన్ని అరికట్టాలి. ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్న ఈ 'రైస్ మాఫియా' గుట్టు రట్టు చేయాలి" అని స్థానికులు, పలువురు కోరుతున్నారు.

# పదవ తరగతి రిజల్ట్స్ లో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థినిలు ప్రతిభ కనపరిచారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన చిలుక శ్రీనిజ విద్యార్థిని శ్రీ సరస్వతీ శిశు మందిర్లో 10వ తరగతి లో 537 మార్కులతో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తాను సాధించిన ఈ విజయం పట్ల ఆనందంగా ఉందన్నారు ఉంటూ చదువుకుంటున్న తనకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాసంస్థ అండగా నిలిచిందని, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంచిన నా గురువులకు,ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో బాగా చదువుకుని మంచి పది మందికి సహాయ సహకారం కావాలన్నదే నా బలమైన సంకల్పం ఉందని,ఆ బాధ్యతాయుతమైన పదవిని చేపట్టి, నా తల్లిదండ్రులకు, నా గ్రామానికి , తనకు విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్‌కు మంచి పేరు తీసుకు వస్తానని చిలుక శ్రీనిజ అన్నారు.







# ఎస్ఎస్సి రిజల్ట్స్ లో హంసిణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బుధవారం రోజున ప్రకటించిన ఎస్ఎస్సి 2026 రిజల్ట్స్ లో హంసిణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనభరిచారు. అక్షయ 561 విజ్వల్ 560 లు టాపర్లుగా నిలిచారు. మొత్తంగా 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 17 మంది విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారు . అందరూ ఉత్తీర్ణులై 100% పాస్ రిజల్ట్స్ సాధించారు. ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థులను, టీచర్లను పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ అభినందించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.







# ఎదురులేని విజయం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభంజనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఎదురులేని విజయం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభంజనం 2026 సం..లో అత్యధిక మార్కులు సాధించిన విద్యా సంస్థ కృష్ణవేణి టాలెంట్ స్కూల్.వేములవాడ టాపర్ గజ్జెల మృదుల 586/600 కొక్కుల అక్షయ 569/ 600 మంత్రి నిఖిత 569/600ఎలుముల రాంచరణ్ 569/600శ్రీ సన్నిధి హరికృష్ణ 565/600 బోనాల మనస్విని 563/600వేల్పుల రేష్మా 563/600పొన్నం శివాని 561/600చిట్ల వైష్ణవి 560100% ఉత్తీర్ణత (67/67)సాధించి 67 మందిలో 36 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు 500 పైగా మార్కులు సాధించిన ఏకైక విద్యా సంస్థలి హైదరాబాద్ స్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విజయకేతనం స్థాపించిన నాటి నుండి ప్రతి సంవత్సరం రాజా ఫలితాలలో నెంబరు 1 గా నిలిస్తున్న ఏకైక విద్యసంస్థ హైదరాబాద్ స్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్.లితల్లిదండ్రుల యొక్క నమ్మకాన్ని నిజం చేసే ఏకైక విద్యా సంస్థ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దూరప్రాంత విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కలదు.తల్లిదండ్రుల నమ్మకం మన కృష్ణవేణి విజయం అని యాజమాన్యం తెలిపారు









# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని పొగాకు శ్రీనివాస్ కూతురి, వాలి శెట్టి పాండరీనాథ్, రామరెడ్డి సర్పంచ్ బామ్మర్ది వివాహ వేడుకకు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్, నిమ్మ విజయకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్, మాజీ కౌన్సిలర్లు, సలీం, పిడుగు సాయిబాబా, చింతల రవీందర్ గౌడ్,గౌరీ నవీన్ కుమార్,నర్సొల్ల మహేష్, సుదర్శన్,కోటేశ్వర్ రాజశేఖర్, బండారి శ్రీకాంత్, గంగారం,మెహర్ బాబా,రాహుల్ , వార్డ్ మెంబర్, ప్రణీత్,అజీస్, శంకర్ ఉన్నారు.







# పలు సమస్యలపై హైకోర్టు పోర్ట్ పోలియో జడ్జిని కలిసిన నూతన కార్యవర్గం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలపై బుధవారం న్యాయవాదుల సంఘం నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్ ఆధ్వర్యంలో కార్యవర్గం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా పోర్ట్ పోలియో జడ్జి గౌరవ తుకారాంజి గారిని హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యవర్గం వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను న్యాయమూర్తి గారికి విన్నవించడం జరిగింది. దానికి న్యాయమూర్తి గారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మణ్ గారిని, ఈవి వేణుగోపాల్ గారిని, శ్రీనివాస్ రావు, టీఎస్ఎల్ఎస్ఎ మెంబర్ సెక్రెటరీ పంచాక్షరి గారిని, బార్ కౌన్సిల్ మెంబర్స్ పొన్నం అశోక్ గౌడ్, రఘునాథ్, భానుచంద్రిక, కిరణ్ కుమార్ జి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్,కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు కటకం జనార్ధన్ జూనియర్స్ సభ్యులు ఉల్లెందుల అనిల్ పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి కి ఘన వీడ్కోలు

**జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి శ్రీమతి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి గారికి మంగళవారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, డాక్టర్ కిరణ్మయి జిల్లాలో పనిచేసిన కాలంలో నిబద్ధత, అంకితభావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఆమె తీసుకున్న చొరవ జిల్లా అభివృద్ధికి దోహదపడిందన్నారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేయడం, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేయడం ఆమె ప్రత్యేకత అని కలెక్టర్ పేర్కొన్నారు. యువ అధికారులకు ఆమె పనితీరు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి మాట్లాడుతూ, ఇది తనకు శిక్షణ కాలమని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మార్గదర్శకత్వంలో అనేక అంశాలు నేర్చుకున్నానని తెలిపారు. కలెక్టర్ సలహాలు, సూచనలు, ప్రోత్సాహం తన వృత్తి అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు.జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ముఖ్యంగా బాన్సువాడ ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మదు మోహన్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని డాక్టర్ కిరణ్మయి ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.







